



ఆదెమ్మ గేదెకోసం పచ్చగడ్డి తీసుకొని వస్తున్నది.

రోడ్డుమీద లక్ష్మీపతి, గౌరీపతి ఎదురెదురుగా నడుస్తున్నారు. వాళ్ళిద్దరూ ఒక పాయింటు దగ్గర చేరేసరికి బుడుగు అకస్మాత్తుగా ఆదెమ్మ నెత్తిమీద తట్టలోని నాలుగు పచ్చగడ్డి పరకలు లాగేడు. పచ్చగడ్డిమోపు బేలన్సు తప్పి నేలమీద పడింది. బుడుగు ఆ నాలుగు పరకలూ వాళ్ళిద్దరి నడుమగా పడేశాడు. అవి భగ్గున మండాయి.

"నీ జిమ్మడ!" అని తిడుతూ ఆదెమ్మ బుడుగు వంక చూసింది. బుడుగు ఆ మంటలో చలికాచుకుంటున్నాడు. ఆదెమ్మ ఇంకా తిట్టబోయి, అంతలోనే ఆశ్చర్యపడి మానుకుంది. మంట చూస్తే దానికి జ్ఞాపకం వచ్చింది. మోపులోని గడ్డి తీసి మంటలో మరో ఇంత వేసింది. ఆశ్చర్యం. అది అంటుకోలేదు. మండుతున్న మంట ఆరిపోయింది.

"పచ్చగడ్డి మండదు" అన్నాడు బుడుగు.

"ఔరి పిడుగా! ఆ సంగతి నాకు చెప్పాలా? వంతి ఈ మోపులో గడ్డేగా నుండింది. [illegible]!" అంది మధ్యకు పగలగొట్టిన కొబ్బరికాయలా [illegible] పెట్టి.

FREE !!!

## ముత్యాల సరాలు

ఉచితం !!

# జీవజలం

దక్షిణ అమెరికా అడవి ప్రాంతాలలో ఒక వింతైన మొక్క ఉంది. అది తడిగా ఉన్న ప్రదేశాన్ని కనుగొని అక్కడ దాని వేర్లను భూమి లోనికి పంపి, పచ్చగ కళకళ లాడుతూ అక్కడ కొంత కాలం ఎదుగుతుంది. అక్కడున్న తడి ఆరిపోగానే అది తన వేర్లను బయటకు లాగి ముడుచుకొని ఉండ కట్టుకు పోతుంది. ఎండిన ఆకులతో కూడిన ఈ వేరులను ఏ బలమైన గాలో మరొక ప్రదేశానికి చేర్చుతుంది. అక్కడ తడి ప్రదేశం వున్నట్లయితే అక్కడ దాని వేర్లను భూమి లోనికి పోనిచ్చి తడి ఆరిపోయే వరకు అక్కడ ఎదుగుతుంది. తడి ఆరిపోగానే తన మకాం మరొక చోటికి మార్చుతుంది. ఈ వ్యర్థ సంచారం ఎన్నిసార్లు చేసినా చివరికి మిగిలేదంతా ఎండిపోయిన వేర్లూ, ఆకులూ తప్ప ఆహ్లాదం కలిగించే ఒక పుష్పం గాని, ఆకలి తీర్చే ఒక ఫలం గాని ఏమీ ఉండవు. మానవ జీవిత సంచారంకూడా అంతే. ఇహలోక సంబంధమైన ఊటలు ఇటువంటివే. మనోవికారము, కామవాంఛ, తీరని కోరికలనే గాలిలో ఒక ఊటనుండి మరొక ఊటకు కొట్టుకొనిపోతూ ఎంత త్రాగినా దాహం తీర్చలేని ఈ జలాన్ని పానం చేసిన వారందరికీ చివరికి మిగిలేది మండే దాహం, తీరని అసంతృప్తి.

మానవుని ఆత్మ లోక సంబంధమైన కోరికలు తీర్చుకొనుటలో సంతృప్తి చెందదు. అంటే లోకములో మంచి వేవీ లేవని అర్థం కాదు. మానవుని ఆత్మ శాశ్వతమైనది, పరలోక సంబంధమైనది. కాబట్టి ఐహిక సంబంధమైన వాటితో అది తృప్తి చెందదు. ఐశ్వర్యం, అధికారం, పేరు ప్రతిష్ఠలూ దేవునికి ప్రతిరూపంగా సృష్టింపబడిన ఆత్మకు ఆహారం కాలేవు. దేవుని కన్న తక్కువ వాటితో దాని వాంఛ తీరదు. వెండి బంగారములు, వజ్ర వైడూర్యములు దేవదూతలను సంతృప్తి పరచగలవా! దైవ సన్నిధిలో తప్ప వేరే చోట వారానందంగా నివసించ లేరు. మానవుని ఆత్మకూడ అంతే. ఈ ఉద్రేకాలూ, ఈ ఆనందాలూ క్షణ కాలం తృప్తి కలిగించినా తిరిగి అదేదాహం, అదే ఆకలి. "జీవాహారం నేనే. నా యొద్దకు వచ్చు వాడు ఏ మాత్రమూ ఆకలి గొనడు. నా యందువిశ్వసించు వాడు ఎన్నడునూ దప్పి గొనడు" అని పలికిన క్రీస్తు గూర్చి తెలుసుకున్నారా!

—చదలవాడ చంద్రమతీదేవి

ఉచితం !! ఉచితం !!!

దైవస్వరూపుడైన యేసుక్రీస్తు జీవిత చరిత్ర, ఆయన బోధలు తెలిపే అందమైన 300 పేజీల పుస్తకం ఉచితంగా పొంద దలచుకుంటే మీ చిరునామా ఈ రోజే మాకు వ్రాయండి. పోస్టు ఖర్చులు మేమే భరించి మీకు ఉచితంగా పుస్తకం పంపుతాము.

ఇదీ అడ్రసు,
అల్ఫా ఒమేగా
పోస్టుబాక్సు నెం. 42
హైదరాబాద్-
500 004
A.M.G.

Gospel Message Inserted By A.M.G.

"అదా! దాని కో కథ ఉంది" అన్నారు.

అని అడెమ్మ అడగకుండానే "అదుగో చూడు ఆ లైటు స్తంభం దగ్గరగా ఉన్నతను గౌరీపతి, ఆ ఇటుచూడు—ఆ సోడాకొట్టు పక్కగా ఉన్నది లక్ష్మీ పతి. వాళ్ళిద్దరి మధ్య వేస్తే వేస్తే నిప్పు మండుతుంది" అన్నాడు ఒక కొత్త విజ్ఞానాన్ని ఆవిష్కరించిన సైంటిస్టులా.

అక్కడ ఉన్నది రైల్వే కాలనీ. అందులో. ఉంటున్నారు ఇద్దరు 'పతులగా'. ఇద్దరూ రైల్వే ఉద్యోగులే. ఒకరు తూర్పు అయితే ఒకరు పడమర. ఒకరిది పగలు డ్యూటీ వేరొకరిది రాత్రి డ్యూటీ. విచిత్ర మేమిటంటే ఇద్దరూ ఒకే లైనులో ఒకే బ్లాకులో ఉంటున్నారు. గౌరీపతి లక్ష్మీపతిని, లక్ష్మీపతి గౌరీపతిని తిట్టని, తూలనాడని దినమే ఉండదు. ఇద్దరూ కలిశారంటే మహా ప్రళయం సంభవిస్తుందంటే ఆశ్చర్యం లేదు. వారి మధ్య ఇంత వైరం ఉన్నా వారి గృహిణులు కలిసి మెలిసి అక్కచెల్లెళ్ళలా మెలుగుతారు.

అడెమ్మ ఆ కాలనీకి దగ్గరలోనే అనధికృతంగా వెలసిన జనతా కాలనీలో స్వంత గుడిసెలో ఉంటున్నది. అడెమ్మకు మొగుడున్నాడో లేడో తెలియదు. నిత్య పునిస్త్రీలా రంగుకోకలే కడుతుంది. ముఖాన కాణీ అంతటి ప్రకాశించే బొట్టు పెట్టుకుంటుంది. పెళ్ళాంతో వేగలేక దాని మొగుడు సన్యాసుల్లో కలిసిపోయాడని కొందరంటారు! అబ్బే! అదేం కాదు. భార్యబాధ పడలేక మిలట్రీలో చేరి బంగ్లాదేశ్ యుద్ధంలో చచ్చిపోయాడని మరి కొందరు. ఎవరి వాదం సరియైనది అని యోచించే కంటే అడెమ్మ స్వభావం ఎలాంటిది అనే విషయం ఆలోచించాలి. మొత్తానికి అడెమ్మ నోరు దురుసు. ఆమె ఏ చీకూ చింతా లేకుండా పదేళ్ళ కొడుకుని కనిపెట్టుకుని పాలూ— నీళ్ళూ అమ్ముకొని బ్రతుకుతున్నది.

రోడ్డు పక్క కొళాయిలో ఇరవై నాలుగు గంటలూ నీళ్ళు రావు. ఉదయం ఒక గంటున్నర, సాయంత్రం ఒక గంటా వస్తాయి. అడెమ్మ నీళ్ళ కోసం వస్తే అందరూ తమ తమ బిందెలు, కడవలు పక్కకు తీసి ఆమెకు స్వాగతం చెప్తూ తప్పుకుంటారు. అలా కాని నాడు యుద్ధం జరగాల్సిందే! ఒక పర్యాయం అలాంటి సన్నివేశం చూసే భాగ్యం కొందరికి దక్కింది.

అడెమ్మ జుత్తు ముడివిప్పి, పిరుచెంగు బొడ్లో దోపుకుని, ఏడు తరాల వారిని తిడుతూ మదించిన గున్న ఏనుగులా స్వైర విహారం చేసింది. కడవలు యుద్ధంలో చచ్చిపోయిన సిపాయిలైన వారి కళేబరాల్లా దొర్లాయి. బిందెలు సొట్టలు పడి అహుతులైన సైనికుల మల్లే బావురుమన్నాయి. కొళాయి నీరు పారి ఏరైంది.

నోరున్న వారిదే రాజ్యం — అని ఆ నాడు మరో మారు బుజువైంది. ఆమె నోటికి భయపడకుండా ఉండడం చివరకు ఆమెను సృష్టించిన బ్రహ్మదేవుడికి కూడా సాధ్యం కాదు. ఏడ్చి ఏడ్చి మరి పోయినట్లు కుళాయి నీరు కార్చడం మానేది.

అడెమ్మ పాలూ నీళ్ళే కాకుండా పేడ పిడకలూ కూడా అమ్ముకునేది.

## మంచి పుస్తకాలు

1. జీవితరహస్యాలు:- దివ్యకామసూత్రాలు. రూ. 5
2. యువతి:- దాంపత్యరహస్యాలు. రూ. 5
3. సంతానము:- గర్భనిరోధ మార్గాలు. రూ. 5
4. చేతిపనులు:- సంపాదన మార్గాలు. రూ. 5
5. అద్భుతహాస్యకథలు:- నవ్వటానికి. రూ. 5
6. రసికప్రియకథలు:- శృంగార హాస్యం. రూ. 5
7. మీ స్వప్నఫలితాలు:- స్వప్నాలడిక్షనరీ. రూ. 5
8. మానసికశక్తులు:- అన్నీ అష్టవిధాలతో. రూ. 5
9. మంత్రశక్తి:- వివిధ సాధన రహస్యాలు. రూ. 5
10. విద్యుద్వైద్యవిధానాలు:- అన్నిరోగాలకు వివిధ మందులు. రూ. 10
11. ఆహారవైద్యము:- ప్రకృతి ఆహారమార్గాలు. రూ. 10
12. మూలికావైద్యము:- అందరికి తెలిసిన మొక్కలతో. రూ. 10
13. దైవదర్శిని:- బాధల విముక్తికి దైవరహస్యాలు. రూ. 10
14. వ్యవహారదర్శిని:- నిత్యవ్యవహారవిధానబోధిని. రూ. 10

రూ. 20. ఆపై విలువ ఆర్డర్లకు వి.పి. పోస్టుఖర్చులు ఉచితం. అంతకన్నా తక్కువ ఆర్డర్లకు పోస్టేజి రూ. 4 అదనం

దేశసేవ ప్రచురణలు

5/3 ఆర్.టి. పంజాగుట్టకాలని, హైదరాబాదు-4.

(లైసెన్సు అక్కరలేదు)

బరువైన లోహంతో చేయబడినది. దొంగల వన్య మృగముల ప్రమాదంనుంచి మిమ్ము కాపాడును. మిరుమిట్లు గొలిపే మంటను, భయంకరమైన శబ్ద




ఫోల్డింగ్ 50 రవ్వల హెవీడ్యూటీ ఆటోమేటిక్ మేజర్ ఖరీదు రు. 59-50. పోస్టేజి, ప్యాకింగ్ ఛార్జీలు రు. 8-50. 250 రవ్వలు, లెదర్ కేసు ఉచితం. అదనపు రవ్వలు నూరు రు 5—00. మీ ఆర్డరుతో రు. 5-00 అడ్వాన్సుగ పంపండి.

**Supreme Gun House (APV)**
**Jaiganj, Aligarh-30**

ఎలాంటి అజీర్ణమైనా మంత్రించినట్లే నయమవుతుంది



హ్యులెట్స్ మిక్చర్


ఆవరణలోనికి అల్లుడి హోదాలో ప్రవేశించింది.

మరునాడు ఉదయం పాలుతీయబోతే గేదె వెనక్కాళ్ళతో గౌరీపతి ముఖం మీద తన్నింది.

గౌరీపతి డిస్పెన్సరీకి పరుగెత్తాడు.

"మరో సర్టిఫికేటు కావాలా?" అన్నాడు డాక్టరు.

"కాదు. మందే కావాలి" గేదె తన్నిన వైనం చెప్పాడు.

లక్ష్మీపతి పడుకునే ముందు రెండున్నరకు అలారం పెడుతున్నాడు.

గౌరీపతిని గేదె తన్నుతూనే ఉంది.

ఈ క్రమం ఇలా నడుస్తూనే ఉంది.

వారం రోజులై గౌరీపతి ఆదెమ్మ నీళ్ళపాలు ఉదయం పోయించుకుంటున్నాడు. లక్ష్మీపతి ఆ నాటి నుంచి ఉదయం పాలు పోయించుకోవడం మానేశాడు. లక్ష్మీపతి ఇంటి నుంచీ రోజూ పాలతో చేసిన పదార్థం పొరటిగా గౌరీపతి ఇంటికి వస్తున్నది. గౌరీపతికి ఇది సహించరానిదైంది.

ఇందులో ఏదో చిత్రం ఉంది. ఏదో మోసం ఉంది. లక్ష్మీపతికి పాలెక్కడివి?

రాత్రి డ్యూటీకి వెళ్ళాడే కాని మనసు పనిమీద లగ్నం కాలేదు. పంటినొప్పి వంకతో రాత్రి మూడు గంటల ప్రాంతంలో ఇల్లు చేరుకున్నాడు. లక్ష్మీపతి పెరటి వేపు నుంచి పాలు పిండుతున్న సవ్వడి. తన ఆవరణలో గేదె లేదు. పరిస్థితి అర్థమైంది. 'సొమ్మొకడిది, సోకొకడిది'. కోపాన్ని పట్టలేక పోయాడు.

"మా గేదె పాలు పిండుకోవడం న్యాయమా?"

"మా మొక్కలు మీ గేదె తినడం న్యాయమా?"

"గొడ్డు మనిషిలా ప్రవర్తించగలదా? దానికి తన పర అని ఏం తెలుసు. గడ్డి కనుపిస్తే తిని ఉంటుంది. అంతమాత్రాన గేదె పాలు అపరాత్రి దొంగతనం చేస్తావా?"

"గొడ్డు మనిషిలా ప్రవర్తించదు. అయితే మనిషి గొడ్డులా ప్రవర్తించాలా? గేదెను కొనగానే సరికాదు. ఆ గేదె ఇతరులకు హాని చేయకుండా చూడాలని నీకు తెలియదా? మనిషికోమాట— గొడ్డుకో దెబ్బ అంటారు. నీకు ఎన్నిసార్లు చెప్పినా, దాన్ని ఎన్నిసార్లు బాదినా బుద్ధిరాలేదు. అందుకే ఇలా చేయవలసి వచ్చింది" అన్నాడు లక్ష్మీపతి.

వీరి దెబ్బలాటతో ఆ ఇళ్ళవాళ్లే కాక పొరుగు వాళ్ళూ వచ్చారు.

గౌరీపతికి కోపం ఆగలేదు. లక్ష్మీపతి తుంటి మీద కొట్టాడు.

టార్చిలైటు వెలిగించి బుడుగు నేల మీద ఏదో వెతుకుతున్నాడు. అందరి దృష్టి వాడి మీద పడింది. "ఒరే! నువ్విలా రా!" అన్నాడు బుడుగు తండ్రి.

"ఆ! ఇదిగో దొరికింది." బుడుగు ఆశ్చర్యంగా అరిచాడు.

అందరూ ఆశ్చర్యపోయారు.

"వేపపండు."

"వేపపండు దొరకడమేమిటిరా! వెర్రి వెధవా! నువ్విలా రా" అంటూ చెవి పట్టుకు లాగాడు బుడుగు తండ్రి.

"నువ్వే చెప్పావుగాని కొడితే మూతి పళ్ళు రాలతాయని. వేపళ్ళా!?..."

"పోరు ముండ్య! అది సామెత! రాలేవి మూతి పళ్ళు— వేపపళ్ళు కావు."

అలాగా తుంటిని కొడితే ఎవరివి రాలతాయి? కొట్టిన వాడివా? లేక దెబ్బతిన్న వాడివా అని అడగా లనుకున్నాడు. తండ్రి చేతిలో చెవి చిక్కడం వలన నోరు పెగలలేదు.

"నాయనయ్యా! మా నాన్నతో మీరేమిటి? మీరు ఇంట్లోకి పదండి" ఒక అర్థనారీశ్వరుడి కంఠం వినిపించింది.

అర్థనారీశ్వరుని కంఠం ఎక్కడిదా అని ఆశ్చర్య పోకండి. ఆ పంతు నాదైంది. తీరా చూస్తే అది అర్థనారీశ్వరుడి కంఠం కాదని తెలిసింది. గౌరీపతి గారి అమ్మాయి, లక్ష్మీపతి గారి అబ్బాయి జాయింటుగా అనడం వలన అర్థనారీశ్వరుడి కంఠం అని భ్రమపడ్డాను.

'వీడి అంతు నేను చూస్తాను' అంటూ గౌరీపతి, డిటో ముక్కలే అంటూ లక్ష్మీపతి తమ తమ వాటాల లోనికి వెళ్ళిపోయారు.

"అయ్యో! పాలన్నీ నేలపాలయ్యాయి" అని వాపోయారు ఒకరిద్దరు. నీళ్ళపాలు తెలుసును కాని ఈ నేలపాలేమిటో బుడుగుకి తెలియక తలగోక్కోబోయి తన చెవి పట్టుకున్న తండ్రి చెయ్యి గోకాడు.

రాజీ కుదరడానికి రాధా గోపాలం కారణభూతు లయ్యారు.

రాధ ఎవరు? గోపాలం ఎవరు??

గౌరీపతి ఏకైక పుత్రిక లక్ష్మీపతి ఏకైక పుత్రుడు రాధా గోపాలం వరుసగా.

లక్ష్మీపతి భార్యకు గౌరీపతి భార్యకు వియ్యమందాలని ఉంది. కొంతకాలంగా ఇద్దరు పిల్లలూ ముచ్చట పడుతున్నారు. ఆడవాళ్ళు తలచుకుంటే చేయలేనిదేముంది? అందులోనూ అవసరం గౌరీపతిది. శత్రువుని మిత్రునిగా చేసుకోవాలంటే ప్రతిపక్షం వాడికి మంత్రి పదవి ఇచ్చి తనపక్షం చేసుకున్నట్లు ఏదో ఒకటి ఇవ్వాలి.

గౌరీపతికి లక్ష్మీపతికి మొదటి నుంచి ఈ వియ్యం ఇష్టం లేదు. చెప్పుకోదగ్గ కారణం వాళ్ళ మధ్య వైరమే. రూలింగు పార్టీలోని సభ్యులే ప్రతిపక్షంలో కలిసిపోతే ప్రభుత్వం పడిపోక ఏమవుతుంది. తమ భార్యలే తమకు ప్రతికూలిస్తే వారు చేసేదేముంది? తమ ఆధిపత్యం నిలబెట్టుకోవడానికి వాళ్ళ ముద్దు చెల్లించాలి.

అంతే చేశారు. ఆ దెమ్మ గేద కట్నరూపంలో లక్ష్మీపతికి గౌరీపతి ఇవ్వడానికి భార్య కోరిక మీద అంగీకరించాడు.

గౌరీపతి పుత్రికను లక్ష్మీపతి పుత్రుడికిచ్చి వివాహం చేసి వైరానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని వారు ఒక ఒడంబడికకు వచ్చారు.

బద్ధవిరోధులు జంటగా కార్డుని ఎవరెవరికి శుభలేఖలు పంపాలో అని లిస్టు రాసుకుంటున్నారు. ★